# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com
ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433
E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 17-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 39 పేజీలు:6 వెల: రూ.1/-




పాఠకులను
ప్రకటన కర్తలకు
శ్రేయోభిలాషులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి :మంత్రి హరీష్ రావు



మెదక్, సెప్టెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి):మత్స్యకారులు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండలంలో మంత్రి హరీష్ రావు పర్యటించారు. చిమ్నపూర్ చెరువులో 72వేల చేప పిల్లలను శనివారం కార్యకర్తలతో కలిసి మంత్రి హరీష్ రావు వదిలారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? పెద్దగా జల వనరులే లేని తెలంగాణ ప్రాతంలో చేపలెక్కడ ఉత్పత్తి అవుతాయని ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చులకనచేసి మాట్లాడిన నాటి పాలకుల కళ్ళు బైర్లుగమ్మే విధంగా కేసీఆర్ సర్కారు మత్స్య రంగాన్ని అభివృద్ధి చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కంది మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్లీపర్ కోచ్‌లతో వందేభారత్.. నాన్ ఏసీ ప్రయాణికుల కోసం వందే మెట్రో

న్యూఢిల్లీ: వందేభారత్(ఎజీనిటవ ఃష్ట్రజీతీజీబి ఇలీజూతీవబబ) ఏసీ రైళ్లను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దేశంలోని పలు నగరాల మధ్య ఆ రైళ్లు నడుస్తున్నాయి. సుదీర్ఘ దూరం ప్రయాణించే వారిని దృష్టిలో పెట్టుకుని, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ కోచ్‌లను తీసుకురానున్నట్లు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ బీజీ మాల్యా తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే స్లీపర్ వర్షన్‌కు చెందిన వందేభారత్ రైలును ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ.. వందేభారత్ మెట్రో రైలును కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాన్ ఏసీ ప్రయాణికుల కోసం వందే మెట్రో రైళ్లను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. దీన్నే నాన్ ఏసీ పుష్‌పుల్ ట్రైన్ అంటారన్నారు. దీనికి 22 కోచ్‌లతో పాటు ఓ ఇంజిన్ ఉంటుందన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 31వ తేదీ లోగా వందే మెట్రో రైళ్లను స్టార్ట్ చేయనున్నట్లు ఆయన చెప్పారు.


ఆహ్వానం



తెలంగాణ రచయితల సంఘం, పాలపిట్ట బుక్స్ సంయుక్త ఆధ్వర్యంలో
డా. కొండపల్లి నీహారిణి కథా సంపుటి

ఘర్షణ
ఆవిష్కరణ సభ

తేదీ: 22-09-2023, శుక్రవారం సాయంత్రం 6.00 గంటలకు
వేదిక: దొడ్డి కొమురయ్య హాల్, సుందరయ్య విజ్ఞానకేంద్రం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

| | |
|---|---|
| సభాధ్యక్షులు | శ్రీ కందుకూరి శ్రీరాములు<br>అధ్యక్షులు, తెరసం జంటనగరాలు |
| ముఖ్యఅతిథి, ఆవిష్కర్త | శ్రీ నందిని సిధారెడ్డి<br>తొలి అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి |
| విశిష్ట అతిథి | శ్రీమతి మంత్రి శ్రీదేవి<br>అధ్యక్షులు, తెలంగాణ అధికార భాషా సంఘం |
| గౌరవ అతిథి | శ్రీ తాటిపాముల మృత్యుంజయుడు<br>సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కాలిఫోర్నియా, అమెరికా<br>సృజన రంజని అంతర్జాల పత్రిక ప్రధాన సంపాదకులు |
| ఆత్మీయ అతిథులు | శ్రీమతి శీలా సుభద్రాదేవి ప్రముఖ రచయిత్రి<br>శ్రీమతి నెల్లుట్ల రమాదేవి ప్రముఖ రచయిత్రి<br>శ్రీమతి వాణీ దేవులపల్లి ప్రముఖ రచయిత్రి<br>శ్రీ బెల్లంకొండ సంపత్ ప్రముఖ కవి |


నేటి కందం- నేటికి అందం

కం॥ కాచ ప్రజా స్వామ్యమ్మును-
పేచీ కోరకు నిజాము పీచమువణచెన్-
కీచకులను దండించ-వి
మోచనమును దలచిప్రజలు ముదమొందవలెన్ !!

( సెప్టెంబర్ 17 హైదరాబాదు విమోచన దినం..
September 17 Hyderabad Liberation Day)

-రాధశ్రీ
సెల్:9494481210



# తెలంగాణలో మరో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం..



కొల్లాపూర్, సెప్టెంబర్ 16: రాష్ట్ర ఇంజినీరింగ్ చరిత్రలోనే మరో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దశాబ్దాలుగా సాగునీటి కోసం కలలుగంటున్న పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల వాంఛను ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. సీఎం కేసీఆర్ నార్లాపూర్ పంప్‌హౌస్ వద్ద 145 మెగావాట్ల సామర్థ్యమున్న మోటర్లను ఆన్ చేసి, జలాల ఎత్తిపోతలను ప్రారంభించారు. అనంతరం అంజనగిరి రిజర్వాయర్‌లోకి చేరిన కృష్ణమ్మ జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలహారతి పట్టారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీ కుమార్, స్మితా సబర్వాల్‌తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాలోని 12.30 లక్షల ఎకరాలకు సాగు, తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాని (పీఆర్ఎల్ఐఎస్)కి రూ.35 వేల కోట్ల అంచనా వ్యయంతో 2015లో తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టింది. మొదటి దశలో తాగునీరు, రెండో దశలో సాగునీటికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకొన్నది. అందులో భాగంగా ఇప్పటికే మొదటి దశలో చేపట్టిన తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులను నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మొత్తంగా 21 ప్యాకేజీలుగా విభజించగా.. కేపీ లక్ష్మీదేవిపల్లి మినహా ప్రస్తుతం 18 ప్యాకేజీల పనులను మాత్రమే ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం ఆయా ప్యాకేజీల పనులన్నీ దాదాపు తుదిదశకు చేరుకొన్నాయి. ఇక ప్రాజెక్టు ద్వారా నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, కల్వకుర్తి, అచ్చంపేట, పరిగి, వికారాబాద్, తాండూర్, చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని 70 మండలాల్లో 1,226 గ్రామాలకు తాగు, సాగునీరు అందనున్నది. ప్రాజెక్టు నీళ్లతో 1,546 నీటికుంటలు, చెరువులను నింపనున్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో పని చేస్తున్నాం : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 16: టీ హబ్‌లో మహారాష్ట్ర క్రెడాయి ప్రతినిధుల బృందంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. హైదరాబాద్ ప్రగతిపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గత పదేండ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఉన్న విద్యుత్, తాగునీటి వంటి సంక్షోభాలను విజయవంతంగా అధిగమించామని తెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన చేపట్టాం. ఇవాళ అనేక ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగళూరును అధిగమించాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఐటీ ఎగుమతులతో పాటు వరి ధాన్యం ఉత్పత్తిలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు పరిపాలనా సంస్కరణలపై ప్రధానంగా దృష్టి సారించింది. టీఎస్ ఐపాస్, భవన నిర్మాణాల అనుమతుల కోసం టీఎస్ బీపాస్‌ను ప్రవేశపెట్టాం. తెలంగాణ విధానాలను అనేక రాష్ట్రాల ప్రతినిధులు వచ్చి అధ్యయనం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అనేక మంది ప్రముఖులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ముంబై తర్వాత ఎత్తైన భవనాలు కలిగిన నగరంగా హైదరాబాద్ స్థానం సంపాదించుకుందని కేటీఆర్ తెలిపారు.

### బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా తెలంగాణ అభివృద్ధి

తెలంగాణ బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర ప్రతినిధుల బృందం పేర్కొంది. గత పదేండ్లలో హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. పరిపాలకులకు సరైన విజన్ ఉంటే అభివృద్ధి చెందుతుందనడానికి తెలంగాణ ఉదాహరణ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషితో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర ప్రతినిధులు పునరుద్ఘాటించారు

## జనగామలో మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



జనగామ,సెప్టెంబర్ 16: జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన పలు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నేతలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. యాదవ సంఘం నేత పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న అధ్వర్యంలో సుమారు 50 యాదవ కుటుంబాలు, అలాగే బీఆర్ఎస్ యువ నేత బాబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నాయకత్వంలో దేవరుప్పుల మండలం పెద్ద మడూరుకు చెందిన బీజేవైఎం నేతలు ఆకవరం రాజు, మల్లేశ వైఎస్సార్‌పీటీ నేత నేత వీరేశ్ ఆధ్వర్యంలో 50 మంది నాయకులు బీఆర్ఎస్ తీర్థం స్వీకరించారు.

రాయపర్తి మండలం కోలన్‌పల్లికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన పాలకుర్తి యాదవ సంఘం, ఇతర పార్టీలకు చెందిన నేతలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అన్నివర్గాలకు న్యాయం జరిగిందన్నారు. మంత్రి ఎర్రబెల్లిని మరోసారి భారీ మెజారిటీతో గెలిస్తామని స్పష్టం చేశారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.. హరీష్ రావు



సంగారెడ్డి, సెప్టెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి హరీశ్ అన్నారు. మైనార్టీలు సురక్షితంగా ఉన్నారంటే అది తెలంగాణలోనేనని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభద్రత భావంతో ఉన్నారని తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంలో మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా మొదట కంది మండలం చిమ్మాపూర్ చెరువులో చేప పిల్లలను మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా వదిలారు. సంగారెడ్డి- మల్కాపూర్ వద్దగల గోకుల్ ఫంక్షన్ హాల్ లో పెంచిన వికలాంగుల పింఛనుకు సంబంధించి వికలాంగులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.

మైనార్టీలకు ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సంగారెడ్డి పట్టణంలో ముస్లిం మైనార్టీలకు కబరస్థాన్ కోసం కేటాయించిన భూమికి సంబంధించిన ఉత్తర్వులను ముస్లిం పెద్దలకు అందజేసి, క్రిస్టియన్ మైనార్టీలకు కేటాయించిన భూ కేటాయింపు ప్రొసీడింగ్స్ ను వారికి అందజేసారు. జీఓ 58 ఫేజ్ ? 2లో హౌస్ సైట్స్ పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి హరీష్ రావుప్రారంభించారు. మధ్యాహ్నం కలెక్టరేట్ ఆడిటోరియంలో జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రెగ్యులరైజేషన్ నియామకపు ఉత్తర్వులను, కంపాసినేట్ అపాయింట్మెంట్స్ ఉత్తర్వులను సంబంధితులకు అందజేశారు.

అదేవిధంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల యూనియన్ కు కేటాయించిన భూమి పత్రాలను అందజేసి, ఎస్.ఎస్.జీ -2023 అవార్డులను ఆయా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింత ప్రభాకర్, జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూపాల్ రెడ్డి, కే సత్యనారాయణ, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మితే మళ్లీ మోసపోతం.. బిడ్డల భవిష్యత్తు నాశనం : మంత్రి గంగుల



హైదరాబాద్, సెప్టెంబర్ 16: దేశాన్ని, రాష్ట్రాన్ని 60 సంవత్సరాలకుపైగా పరిపాలించిన కాంగ్రెస్, బీజేపీ అన్ని రంగాల్లో దుయ్యబట్టారు. ప్రజల కనీస అవసరాలైన విద్య, వైద్యం, విద్యుత్, సాగు, తాగునీరు అందించలేదని.. నేటికి ఆయా పార్టీల పాలిత రాష్ట్రాల్లో తాగేందుకు మంచినీరు అందించలేదని నెలకొందన్నారు. ఆయా పార్టీల నేతలు మళ్లీ ఎన్నికలు వస్తుండడంతో మాయమాటలు చెప్పేందుకు వస్తారని, వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. మళ్లీ వారి మాటలు నమ్మితే మోసపోతామని, మన బిడ్డల భవిష్యత్ నాశనమవుతుందన్నారు.

బాన్సువాడలో నిర్మించిన మహాత్మాజ్యోతిభాపూలే బీసీ గురుకులం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ముందు 56శాతం వెనుకబడిన కులాలు సరైన ఆదరణ లేక, ఆర్థిక ప్రోత్సాహం లేక, కులవృత్తులు చితికిపోయి. కనీసం విద్య అంతకుండా గోసపడ్డారన్నారు. నాడు 19 గురుకులాల్లో కేవలం 7వేల మంది బీసీ బిడ్డలు మాత్రమే అరకొర వసతులతో చదువుకునే వారని.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గురుకులాలను 327కి పెంచి 1.85లక్షల మంది బిడ్డలను సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.1.25లక్షలు ఖర్చు చేసి ప్రపంచస్థాయి విద్యనందిస్తున్నారన్నారు. 5వ తరగతి నుంచి డిగ్రీ దాక ఉచితంగా విద్యను అందిస్తున్నారని, వీటిలో చదువుతున్న బిడ్డలు ఇంట్లో ఇంగిష్ మాట్లాడుతుంటే తల్లిదండ్రులు సంతోషపడుతున్నారన్నారు. ఆ సంతోషం కోసమే చావుకు తెగించి కేసీఆర్ తెలంగాణను సాధించారన్నారు.

నేడు జిల్లాకొక మెడికల్ కాలేజీ దేశంలో తెలంగాణలో తప్ప ఎక్కడా లేవన్నారు. అలాగే రైతుబంధు, బీమా, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు, 24 గంటల ఉచిత కరెంటు, ఆసరా ఫించన్లు, కల్యాణలక్ష్మి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌కు స్పీకర్ పోచారం అంటే ఎంతో అభిమానమని, ఏపని అడిగినా కేసీఆర్ కాదనరన్నారు. బాన్సువాడ రూపురేఖల్ని పూర్తిగా మార్చివేశారన్నారు. ఐదెకరాల్లో రూ.6.70కోట్లతో అద్భుతమైన బీసీ గురుకుల భవనాన్ని కేవలం 20నెలల్లోనే పూర్తి చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలో 11వేల డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇచ్చారంటూ స్పీకర్‌ను మంత్రి అభినందించారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథులు తయారీ

- మట్టి, కూరగాయలతో గణపయ్యలను తయారు చేసిన చిన్నారులు
- ఆలోచింపజేసిన పాఠశాల చిన్నారుల ర్యాలీ




ఖమ్మం, సెప్టెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు ఎకో ఫ్రెండ్లీ గణనాథుల ప్రతిమలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాల చిన్నారులు మట్టితో వివిధ ఆకృతుల్లో తమ చిన్నారి చేతులతో గణపయ్యలను ఓపికగా తయారు చేశారు. అదేవిధంగా కూరగాయలు వంకాయ, సొరకాయ, టమాట, కీరా దోసకాయ, పచ్చిమిర్చి, క్యాప్సికం, యాపిల్, కొబ్బరికాయలతో, పసుపు, వరి పిండితో గణపయ్యలను శోభాయమానంగా తయారుచేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులు తాము తయారుచేసిన వివిధ రకాల గణనాధులతో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తమ పాఠశాల చిన్నారులు సొంతంగా తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. మట్టి గణపయ్యలనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన ప్రతిమలను పూజలకు ఉపయోగించకూడదని అవగాహన పెంచేందుకు తమ పాఠశాల చిన్నారులు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి నగరవాసుల్లో చైతన్య నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో 'వైఎస్సార్ కాపు నేస్తం' నాలుగో విడత ఆర్థిక సాయం విడుదల



అమరావతి, సెప్టెంబర్ 16:స్కిల్ డెవలప్ మెంట్ సూత్రధారి, పాత్రధారి చంద్రబాబేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో 'వైఎస్సార్ కాపు నేస్తం' నాలుగో విడత ఆర్థిక సాయం విడుదల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ ఫేక్ అగ్రిమెంట్ తో ప్రభుత్వ ఖజానాను దోచేశారన్నారు. డొల్ల కంపెనీలకు నిధులు మళ్లించినట్లు ఈడీ తేల్చిందన్నారు. లేని కంపెనీని ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్ సృష్టించారన్నారు. చంద్రబాబు అడ్డంగా దొరికినా ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ప్రశ్నించరన్నారు. కోర్టు రిమాండ్ కు పంపినా ప్రశ్నిస్తా అన్న వాళ్లు ప్రశ్నించరన్నారు. రూ.371కోట్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. చంద్రబాబు ఎన్నో వెూసాలకు పాల్పడ్డారన్నారు. జైల్లో ములాఖత్ లో మిలాఖత్ చేసుకుని పొత్తు పెట్టుకుంటారన్నారు. చట్టం అందరికీ ఒక్కటేనని చెప్పిన వాళ్లు ఇంతవరకు లేరని, ఇప్పుడు చట్టం ఎవరికైనా ఒకటేనని చెప్పే గళాలు వినిపిస్తున్నాయన్నారు. ఆ గళాన్ని చంద్రబాబు ముఠా జీర్ణించుకోలేకపోతోందన్నారు.

చంద్రబాబు అడ్డంగా దొరికినా కూడా? అడ్డంగా నిలువునా దొరికారన్నారు. ఆడియో, వీడియో టేపులతో అడ్డంగా దొరికారన్నారు. ఓటుకు కోట్లు కేసులో ఎటువైపు నిలబడాలని ప్రశ్నించారు. నిస్సిగ్గుగా ఆ పని సబబే అని కొందరు సపోర్టు చేస్తారన్నారు. చంద్రబాబు ఎన్నో వెూసాలకు పాల్పడ్డారన్నారు. ఆయనను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో కాపు నేస్తం పథకం గురించి మాట్లాడుతూ? ఈ పథకం ద్వారా ఒంటరి మహిళలకు మేలు చేస్తున్నామన్నారు. 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందచేసే సాయంతో ఇప్పటివరకు (నాలుగేళ్లలో) ఈ పథకం ద్వారా మొత్తం రూ.2,029 కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. మీ ప్రేమాభిమానాలకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో మంచి కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు.

అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 536.77 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. పేద కాపు మహిళలకు, ముఖ్యంగా ఒంటరి మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యమన్నారు. నాలుగు లక్షల మంది కాపు నేస్తం పథకం ద్వారా లబ్ధిపొందినట్లు తెలిపారు. లంచాలకు అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేయలేదని సీఎం చెప్పారు. కులం, మతం రాజకీయాలు చూడకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉంటే చాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2.30 లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందించామని చెప్పారు. నాన్ డీబీటీ ద్వారా కాపు వర్గానికి రూ. 16,914 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. కేబినెట్‌లో కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చామన్న సీఎం జగన్.. ఇది ప్రజలందరీ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించామన్నారు.

# ముగుస్తున్న మద్యం షాపుల గడువు.. ఈ నెల 30 ఆఖరు

అమరావతి, సెప్టెంబర్ 16: మరికొద్ది రోజుల్లో మద్యం షాపుల లైసెన్స్ గడువు ముగుస్తుంది. కొత్తగా మద్యం షాపుల లైసెన్స్‌లను రెన్యువల్ చేస్తారా మార్పులు చేర్పులు ఏమైనా ఉంటాయా? అనే దానిపై అధికారులకు ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉన్నందున ఇప్పటికిప్పుడు చెప్పేదేమీ లేదంటూ అధికారులు దాటవేస్తున్నారు. 2022–23 సంవత్సరానికి గతేడాది కొద్దిపాటి మార్పులతో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

గత ఏడాది అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2, 934 మద్యం షాపుల లైసెన్స్‌లను రెన్యువల్ చేయడంతో పాటు అమ్మకాల్లో పారదర్శకత కోసం ఆన్‌లైన్, డిజిటల్ పేమెంట్లకు అనుమతి, వాక్‌ఇన్ ఎలైట్ స్టోర్ల ఏర్పాటు, ఆబ్కారీ శాఖ అధికారుల అనుమతులతో పర్యాటక ప్రాంతాల్లో మద్యం రిటైల్ ఔట్లకు అనుమతిస్తూ గతేడాది లైసెన్స్‌లు రెన్యువల్ చేశారు. ఎన్నికల ఏడాది కావడంతో ప్రభుత్వం ఈసారి ఆచితూచి ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. వచ్చే వారంలో శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత మద్యం షాపుల లైసెన్సుల విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టత రావొచ్చు.

కొత్త మద్యం పాలసీ..

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీ 2019 అక్టోబర్ 1 నుంచి అమలులోకి వచ్చింది. గతంలో మద్యం షాపులు ప్రైవేటు నిర్వహణలో ఉండేవి. కొత్త పాలసీలో భాగంగా ప్రభుత్వ నిర్వహణలోకి మద్యం షాపులను తీసుకొచ్చారు.

షాపుల నిర్వహణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీబీసీఎల్)కు అప్పగించారు. గతంలో షాపులకు, బార్లకు మద్యం సరఫరా మాత్రమే చేసిన ఏపీబీసీఎల్ కొత్త పాలసీలో భాగంగా రిటైల్ షాపుల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది.

కొత్త విధానంలో భాగంగా ప్రైవేటు నిర్వహణలోని 3,483 మద్యం షాపులను 2,934 కుదించారు. ఏటా అక్టోబర్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పలు మార్పులు చేర్పులతో షాపుల లైసెన్స్‌లను పునరుద్ధరిస్తున్నారు. తొలి రెండేళ్లలో షాపుల సంఖ్యను గణనీయంగా కుదించారు. గత ఏడాది షాపుల గడువు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వుల్లో వాక్ ఎలైట్ స్టోర్లు, పర్యాటక శాఖ కోసం మద్యం షాపుల ఏర్పాటుకు వెసులుబాటు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కొత్త పాలసీలో పలు కీలక మార్పులు..

కొత్త మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వం అనేక కీలక మార్పులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 42వేల బెల్టు షాపులను తొలగించడంతో పాటు పర్మిట్ రూమ్ విధానాన్ని రద్దు చేసింది. గతంలో మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ షాపుల వ్యవస్థ ఉండేది. రూ.లక్ష అదనంగా చెల్లించి పర్మిట్ రూమ్‌కు అనుమతి తీసుకుంటే..షాపుల వద్దనే మద్యం తాగే వెసులుబాటు ఉండేది. ఈ వ్యవస్థను పూర్తిగా రద్దు చేశారు. మరోవైపు మద్యం షాపుల అమ్మకపు వేళలను కూడా ప్రభుత్వం కుదించింది. గతంలో ఉదయం 11గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మద్యం షాపుల్లో అమ్మకాలు జరిగేవి.

దీని వలన మద్యం వినియోగం పెరుగుతుందని ప్రభుత్వం భావించి వేళలను కుదించింది. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8గంటల వరకే మద్యం అమ్మకాలు నిర్వహించేలా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. నగదు, సరుకు లావాదేవీలు లెక్కించుకునేందుకు అదనంగా ఒక గంటపాటు వెసులుబాటు కలిపించింది. ఇదే సమయంలో మద్యం రేట్లను భారీగా పెంచడం ద్వారా వినియోగం కట్టడికి ప్రభుత్వపరంగా పటిష్టమైన చర్యలు తీసుకుంది.

మార్పులు ఉంటాయా

వచ్చే ఏడాది ఎన్నికల నేపథ్యంలో ఈసారి మద్యం షాపుల లైసెన్స్ గడువు పొడింపులో కొన్ని కీలక నిర్ణయాలు ఉండే అవకాశం ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. అవి ఏ తరహా మార్పులనేవి మాత్రం అధికారులకు ఇప్పటి వరకు స్పష్టత లేదు. అసెంబ్లిట సమావేశాలు ముగిసిన తర్వాత ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అమ్మకాలను మరింత కఠినతరం చేసేలా చర్యలు ఉండొచ్చనేది పలువురి అభిప్రాయం. సామాజిక మాధ్యమాల్లో ప్రైవేటు నిర్వహణలోకి మద్యం షాపులు తీసుకొస్తారనే ప్రచారం ఇటీవల విస్తృతంగా జరిగింది. అయితే ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగదని ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే కొన్ని మార్పులు మాత్రం ఉండొచ్చని మాత్రం చెపుతున్నారు.

# కేరళలో ఆరుకు పెరిగిన నిఫా వైరస్ పాజిటివ్ కేసులు

కోయంబత్తూర్ సెప్టెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అత్యంత ప్రమాదకరమైన నిఫా వైరస్ కేరళ రాష్ట్రంలో మరోసారి విజృంభిస్తోంది. ఈ వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతోంది. తాజాగా కోజికోడ్ జిల్లాకు చెందిన 39 ఏళ్ల వ్యక్తికి వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ శుక్రవారం ఉదయం వెల్లడించారు. ప్రస్తుతం వైరస్ సోకిన వ్యక్తిని ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా, తాజా కేసుతో కలిపి మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య ఆరుకు పెరిగింది. అయితే అందులో నిఫా కారణంగా బుధవారం ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు పాజిటివ్ కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి.ఈ వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. నిఫా వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్న కోజికోడ్ జిల్లా వ్యాప్తంగా హైఅలర్ట్ జారీ చేసింది. జిల్లాలోని 7 గ్రామాలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ముందు జాగ్రత్తగా అక్కడి బ్యాంకులు, పాఠశాలలను, ఇతర కార్యాలయాలకు రెండు రోజులపాటు సెలవు ప్రకటించారు. కాగా, ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించగలదని తెలిపింది. వైరస్ వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీనాజార్జ్ తెలిపారు.మెదడును అత్యంత తీవ్రంగా దెబ్బతీసే నిఫా వైరస్‌ను 1999లో తొలిసారి గుర్తించారు. మలేసియా, సింగపూర్‌లోని పందుల పెంపకందారుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ బయటపడింది. ఇక దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే వెలుగుచూసింది. అప్పటి నుంచి రాష్ట్రంలో ఈ వైరస్ నాలుగుసార్లు వ్యాప్తిలోకి వచ్చింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. మొత్తం 23 మందికి ఈ వైరస్ నిర్ధారణ కాగా, అందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

# అనారోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తతతో ఉండాలి : సాయి చౌదరి

వికారాబాద్ సెప్టెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అప్రమత్తతతో అనారోగ్యానికి స్వస్తిఫలకాలని, ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి పేర్కొన్నారు. నేడు మోమిన్ కలాం యనీదు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చౌదరి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాతావరణ కాలుష్యంతో రోగాల వ్యాప్తి పెరుగుతుందని , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని అన్నారు. ఇంటి పరిసరాలలో చెత్తాచెదారాన్ని పడేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైరల్ వ్యాధులతో సతమతమయ్యేవారు తక్షణమే వైద్య సహాయం పొందాలని ఆయన సూచించారు. ఇంట్లో ఈగలు, దోమల వ్యాప్తి తో ప్రాణాంతక రోగాలు ప్రబలే అవకాశం ఉందని, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు చెక్కు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ వైద్యుల సలహాలు పాటించాలని జిల్లా సొసైటీ గౌరవ చైర్మన్ సాయి చౌదరి సూచించారు. ఈ కార్యక్రమం నకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం దిశగా మరో చారిత్రక నిర్ణయం

## -ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల అల్పాహార పథకం

## -దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ఈ పథకాన్ని అమలు

హైదరాబాద్ సెప్టెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ.. విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్.. విద్యార్థుల సంక్షేమం దిశగా మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ( ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ) చదువుకునే విద్యార్థినీవిద్యార్థుల కోసం సీఎం అల్పాహార పథకం ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఉదయాన్నే వ్యవసాయ పనులు, కూలీ పనులకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు పడే ఇబ్బందులను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ మానవీయ ఆలోచనకు అద్దం పట్టే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నది. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనున్నది. తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుంది. కాగా తమిళనాడు రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న ఈ పథకం విధానాన్ని పరిశీలించి రావాలని ఐఏఎస్ అధికారుల బృందాన్ని సీఎం ఇటీవలే పంపించారు. అక్కడ విజయవంతంగా అమలవుతున్న 'విద్యార్థులకు అల్పాహారం' పథకాన్ని అధ్యయనం చేసిన అధికారుల బృందం ప్రభుత్వానికి నివేదిక అందించింది. తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల వరకే అమలు చేస్తున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. కాగా విద్యార్థుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించే సీఎం శ్రీ కేసీఆర్ ఖర్చుకు వెనకాడకుండా ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కూడా బ్రేక్ ఫాస్టును అందజేయాలని నిర్ణయించారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ప్రతి యేటా దాదాపు ?400 కోట్ల అదనపు భారం పడనున్నది.

# కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం.. ఎమ్మెల్యే రసమయి



హైదరాబాద్, సెప్టెంబర్ 16:తెలంగాణలోని నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటివని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మానకొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ పండ్, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? తెలంగాణ రాకముందు ఆడబిడ్డ పుట్టిందంటే నెత్తిమీద కుంపటిగా తల్లిదండ్రులు భావించేవారని, తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఆడబిడ్డ పుడితే అదృష్ట లక్ష్మిగా భావిస్తున్నారన్నారన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ ముదసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్ల వంశీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రేమిడి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీల పురం అధ్యక్షులు గోపు రవీందర్ రెడ్డి, మానకొండూర్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, నాయిబ్ తహసీల్దార్ నవాజ్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరుగు పరీక్షలో అపశ్రుతి.. యువకుడి మృతి

అమరావతి, సెప్టెంబర్ 16: గుంటూరు రేంజి పరిధికి సంబంధించి రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గత 15 రోజులుగా గుంటూరు పోలీసు క్రీడా మైదానంలో జరుగుతున్న దేహదారుఢ్య పరీక్షల్లో శుక్రవారం గుం టూరు రూరల్ మండలం అంకిరెడ్డి పాలెంకు చెందిన నేలపాటి మోహన్ కుమార్ (32) పాల్గొన్నారు. పరీక్షలో భాగంగా 1600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని చివరి సమయంలోయాసం వచ్చి వాంతులు చేసుకొని కుప్పకూలి పోయాడు.

అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది అపస్మారక స్థితిలో పడి ఉన్న మోహన్ కుమార్‌ను వెంటనే చికిత్స నిమిత్తం అంబెలెన్స్‌లో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చారు. చికిత్స పొందుతూ మోహన్ కుమార్ మరణించాడు. ఇదిలా ఉండగా పరుగు పందెంలో పాల్గొన్న నేలపాటి మోహన్ కుమార్ బిటెక్ వరకు చదివి అనంతరం వట్టి చెరుకూరు మండలం యామర్రు సచివాలయంలో వెల్ఫేర్ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తుండేవాడు.

జరిగిన ఎస్ఐ పరీక్షల కు హాజరై ఉత్తీర్ణత సాధించి దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించాడు. పరీక్షల్లో భాగంగా శుక్రవారం 1600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని చివరి సమయంలో పరుగెత్తలేక ఆయాసంతో ఆగి కొద్దిగా మంచినీరు తాగి వాంతులు చేసుకొని మైదానంలోనే కుప్ప కూలిపోయాడు. ఇది గమనించిన అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది వెంటనే మోహన్ కుమార్‌ను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ మోహన్ కుమార్ ప్రాణాలు విడిచాడు. విషయం తెలుసుకున్న మృతుని తల్లి నేలపాటి పద్మావతి బంధువులతో ప్రభుత్వానుప్రతికి చేరుకొని చనిపోయిన తన కుమారుడిని చూసి భోరున విలపించిం ది. చేతికి అందివచ్చి కుటుంబాన్ని నడిపించాల్సిన కుమారుడే దూరమయ్యాడని తల్లి రోదించడం చూసి చూడడానికి వచ్చిన వారంత కన్నీరుపెట్టారు.

# సెప్టెంబర్ 17 వ తేదీ నాడు విశ్వకర్మ జయంతి సందర్భంలో 2023 సాంప్రదాయక చేతివృత్తుల వారు మరియు శిల్పకారుల కోసం 'పిఎమ్ విశ్వకర్మ'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:విశ్వకర్మ జయంతి సందర్భం లో 2023 సెప్టెంబర్ 17 వ తేదీ నాడు ఉదయం సుమారు 11 గంటల కు న్యూ ఢిల్లీ లోని ద్వారక లో గల ఇండియా ఇంటర్ నేశనల్ కన్ వెన్శన్ ఎండ్ ఎక్స్ పోసెంటర్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'పిఎమ్ విశ్వకర్మ' అనే పేరు తో ఒక క్రొత్త పథకాన్ని ప్రారంభించనున్నారు.సాంప్రదాయక చేతివృత్తుల లో నిమగ్నం అయిన వారి కి సాయాన్ని అందించాలన్నది ప్రధాన మంత్రి యొక్క నిరంతర ప్రయాస గా ఉంది. ఈ శ్రద్ధ లో చేతివృత్తిదారుల కు మరియు శిల్పకారుల కు ఆర్థిక పరం గా సహాయాన్ని అందించడం ఒక్కటే కాకుండా స్థానిక ఉత్పాదనలు, కళ లు, మరియు చేతివృత్తి కళాకారుల ఉత్పత్తుల మాధ్యం ద్వారా శతాబ్దాల నాటి ప్రాచీన సంప్రదాయాన్ని, సంస్కృతి ని మరియు వివిధ వారసత్వాలను బ్రతికించుకోవడం తో పాటు సమృద్ధం చేసుకోవాలన్న అభిలాష కూడా ఇమిడిపోయి ఉంది.

పిఎమ్ విశ్వకర్మ కు 13,000 కోట్ల రూపాయల తో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి లో నిధుల ను అందించడం జరుగుతుంది. ఈ పథకం లో భాగం గా, 'పిఎమ్ విశ్వకర్మ పోర్టల్' ద్వారా బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగించి కామన్ సర్వీసెస్ సెంటర్స్ మాధ్యం లో విశ్వకర్మల పేరుల ను ఉచితం గా నమోదు చేయనున్నారు. వారి కి పిఎమ్ విశ్వకర్మ సర్టిఫికెట్ ను మరియు ఐడి కార్డు ను అందించడం, ప్రాథమిక శిక్షణ తోను, ఉన్నత శిక్షణ తోను నైపుణ్యాల కు మెరుగుల ను దిద్దడం, 15,000 రూపాయల టూల్ కిట్ సంబంధి ప్రోత్సాహకాన్ని ఇవ్వడం, 5 శాతం గా ఉండే తగ్గింపు వడ్డీ రేటు కు ఒకటో విడత లో ఒక లక్ష రూపాయల వరకు మరియు రెండో విడత లో రెండు లక్షల రూపాయల వరకు పూచికత్తు లేకుండానే రుణం రూపం లో సహాయాన్ని అందించడం, డిజిటల్ ట్రాన్సాక్శన్స్ కై ప్రోత్సాహం తో పాటు మార్కెటింగ్ పరమైన సమర్థన మాధ్యం ద్వారా గుర్తింపు ను ఇవ్వడం జరుగుతుంది.

గురు–శిష్య సంప్రదాయం, లేదా సాంప్రదాయక నైపుణ్యాలు కలిగిన కుటుంబం ద్వారా ఆయా కార్యాల ను పూర్తి చేయడం లో నేర్పు ను అలవరచుకొనేటట్టు చూస్తూ, ఈ విధం గా వారి లోని కళ ను పెంచి పోషించాలనేదే ఈ పథకం యొక్క లక్ష్యం గా ఉంది. పిఎమ్ విశ్వకర్మ యొక్క ముఖ్య ధ్యేయం చేతివృత్తి కళాకారుల, శిల్పకారుల ఉత్పాదనల ను మరియు సేవల ను విస్తృత పరచడమూ, వాటి నాణ్యత ను మెరుగు పరచడమూ, ఆయా ఉత్పాదనల మరియు సేవల ను దేశీయ మరియు ప్రపంచ వేల్యూ చైన్ లతో ఏకీకృతం చేయడమూ ను.ఈ పథకం భారతదేశం లో గ్రామీణ ప్రాంతాలు మరియు మరియు పట్టణ ప్రాంతాల లో చేతివృత్తిదారుల కు, శిల్పకారుల కు అండదండల ను ఇస్తుంది. పిఎమ్ విశ్వకర్మ పథకం పరిధి లోకి పద్దెనిమిది సాంప్రదాయక హస్తకళల ను చేర్చడం జరుగుతుంది. వీటిలో వడ్రంగి పనివారు; పడవ ల తయారీదారులు; ఆయుధాల ను రూపొందించే వారు; కమ్మరులు; సుతారి పని మరియు టూల్ కిట్ తయారీదారులు; తాళాల తయారీదారులు; స్వర్ణకార వృత్తి పని వారు; కుమ్మరి వృత్తిదారులు; శిల్పకారులు, రాళ్ళ ను కొట్టే పని లో నిమగ్నం అయ్యే వారు ; పాదరక్ష ల తయారీదారులు (బూట్ల ను తయారు చేసే వారు); తాపీమేస్త్రీ లు; బుట్ట లు/చాప లు/చీపురుల ను తయారు చేసే వారు; కొబ్బరి నార / కొబ్బరి పీచు అల్లిక తో వస్తువుల ను తయారు చేసే వారు ఉ సాంప్రదాయక ఆటబొమ్మ ల తయారీదారులు క్షురకర్మ లో నిమగ్నం అయ్యే వారు; పూల దండల ను సిద్ధం చేసే వారు; రజకులు; దర్జీ లు; మరియు చేపల వలల తయారీదారులు ఉంటారు.

# వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖలో స్వచ్ఛత డ్రైవ్ 2.0 ప్రత్యేక కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ శాఖ (డి.ఎ.డఎఫ్.డబ్ల్యు) పరిశుభ్రత కోసం ప్రత్యేక కార్యక్రమం 2.0ని నిర్వహించింది. అన్ని సబార్డినేట్/అటాచ్డ్ కార్యాలయాలు, స్వయంప్రతిపత్తిలో నిర్ణయ తయారీలో సామర్థ్యాన్ని పెంచడానికి (ఐఈడీఎం) సంబంధించిన కార్యకలాపాలను చేపట్టింది. ప్రత్యేక కార్యక్రమం 2.0 కింద నవంబర్, 2022 నుండి ఆగస్టు, 2023 వరకు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోని సంస్థలు మరియు అన్ని ఫీల్డ్ యూనిట్లు స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టాయి.

నవంబర్, 2022 నుండి ఆగస్టు 2023 వరకు మొత్తం 106774 పబ్లిక్ గ్రీవెన్స్, 464 పబ్లిక్ గ్రీవెన్స్ అప్పీళ్లు పరిష్కరించబడ్డాయి. పెండింగ్‌ను తగ్గించేందుకు డిపార్ట్‌మెంట్ అద్భుతమైన పని తీరును కనబరిచింది. ఇది కాకుండా, ఎంపీల నుండి 23 సూచనలు, 5 పార్లమెంటరీ హామీలు, 5 రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మరియు 5 పీఎంఓ రిఫరెన్స్‌లు తొలగించబడ్డాయి. ప్రత్యేక కార్యక్రమం2.0లో భాగంగా వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ శాఖ ఈ–ఆఫీస్ 7.0ని స్వీకరించింది. యు ఇది కార్యాలయాల్లో పూర్తిగా అమలు చేయబడింది. ప్రచారం సమయంలో, వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ శాఖలో కార్యకలాపాలను అధికారాల ప్రతినిధి బృందం 2022–23లో సమీక్షించబడింది. అవసర మేరకు విధివిధానాలు నవరించబడినాయి. స్వచ్ఛతా క్యాంపెయిన్ కింద, పరిశుభ్రత కోసం ఒక చొరవను శాఖ చేపట్టింది. అటాచ్డ్ మరియు సబార్డినేట్ కార్యాలయాలతో సహా వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ శాఖలో క్లీన్లీనెస్ డ్రైవ్ ప్రారంభించబడింది మరియు అమలు చేయబడింది.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి తుమ్మల

హైదరాబాద్, సెప్టెంబర్ 16:మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా ముఖ్య నేతలంతా పాల్గొన్నారు. కాగా? ఇవాళ ఉదయం బీఆర్ఎస్ పార్టీకి తుమ్మల రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపించారు.

# చంద్రబాబు కోసం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పీలా పూజలు



అమరావతి, సెప్టెంబర్ 16:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్‌లో ఉంచడం వైసీపీ ప్రభుత్వ కుట్ర అని, తక్షణమే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. తప్పుడు కేసులు, అక్రమ అరెస్టును నిరసిస్తూ స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ యువ నాయకులు కాండ్రేగుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి, ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ టీడీపీ హయాంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చారన్నారు. ఒక్క రూపాయి కూడా అవినీతి జరుగలేదని ఆ కంపెనీ యజమానులే చెప్తున్నా కూడా చంద్రబాబును కావాలని కక్ష్యతో, తప్పుడు కేసులతో వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు. ఎంతో మంది యువత స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు పొంది లక్షల రూపాయల వేతనాలతో ఆనందంగా జీవితాలు గడుపుతున్నారన్నది కూడా రుజువు అయిందన్నారు. ఖర్చు చేసిన ప్రతి రూపాయి పక్కాగా లెక్కలు ఉంటే దానిని బయట పెట్టకుండా, ఆధారాలు చూపకుండా వైసీపీ ప్రభుత్వం జ్యుడిషియల్ వ్యవస్థను కూడా తమ ఆధీనంలో ఉంచుకుందని ఆరోపించారు. స్కిల్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టును చిత్తశుద్ధితో, నిబద్ధతతో చంద్రబాబు అమలు చేశారన్నారు. టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు పెట్టినా ప్రజాబలం, అండతో రెట్టింపు ఉత్సాహంతో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

వైసీపీ కుటిల రాజకీయ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, చంద్రబాబుపై వెూపినవన్నీ తప్పుడు ఆరోపణలు, అక్రమ కేసులని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అందుకే బాబుకు తోడుగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల తెలుగు ప్రజలు ఉన్నారన్నారు. వారందరికీ కృతజ్ఞతలని పీలా అన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, ఒక్క కంపెనీని తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని జగన్‌రెడ్డి టీడీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధిపైనా, తెచ్చిన కంపెనీలపై అవినీతి ఆరోపణలు చేస్తూ మచ్చ తెచ్చేందుకు కుట్ర చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహాగణపతిం - మనసాస్మరామి

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥**
**అగజానన పద్మార్కం గజానన మహర్నిశం**
**అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే**
**ఏకదంత ముపాస్మహే**

## పండుగ ప్రస్తావన:

వినాయక చవితి, హిందువుల ముఖ్య పండుగలలో ఇది ఒక పండుగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. హిందూధర్మశాస్త్రం ప్రకారం గణపతి నవరాత్రులు ప్రతిరోజూ వినాయకుని వేద శ్లోకాలు, ప్రార్థనలు, పూజలు, నైవేద్యాలు సమర్పిస్తూ, దేశ వ్యాప్తంగాను ప్రపంచంలోని హిందు మతస్తులు అంగరంగ వైభవంగా వినాయక చవితి రోజున గణపతికి తొలిపూజ జరుపుకుంటారు.

## చరిత్ర :

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమానికి మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఏకం చేసే సంకల్పంతో చేసిన ఉత్సవం. ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు. శివాజీ మొదటిసారిగా ఈ ఉత్సవాలను ప్రారంభించారు. గణపతిని పూజించడం వలన శాంతి, జ్ఞానం, శ్రేయస్సును పొందేందుకు ఓం గం గణపతియే నమః అరి శ్లోకం పఠిస్తారు. ఏ కార్యక్రమానికైన హిందువులు తొలిగా గణేశుని పూజించే సాంప్రదాయం ఆచరణీయంగా మారింది.

## పండుగ కోలాహలం:

హిందువులు వినాయకచవితి పండుగకు ఎంతో ప్రాముఖ్యతనిస్తారు. ప్రతినిత్యం ఎవ్వరి పనులలో వారు తీరికలేకుండా ఉన్నప్పటికీ, ఈ పండుగకు కుటుంబంలోని ప్రతిఒక్కరూ అత్యంత శ్రద్ధతో, ఆధ్యాత్మిక చింతనతో కుటుంబం యావత్తు వినాయకుని భక్తితో కొలిచి స్తుతించి శరణు వేడుతారు. వినాయక చవితి వస్తుందంటే ఆ కోలాహలమే వేరు. విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించిన దగ్గరి నుంచి నిమజ్జనం వరకు తొమ్మిది రోజులు పూజలు, సేవలతో ఇండ్లలోనూ, వీధిలన్నింటిలో హడావిడి మొదలవుతుంది. పురాణాల ప్రకారం విఘ్నేశ్వరుడికే తొలి పూజ అనాదిగా వస్తున్న సంప్రదాయం.

ఎందుకంటే, విఘ్నాలను తొలగించే విఘ్నాధిపతి. ప్రతి ఏడాది వినాయక చవితి భాద్రపద శుక్లపక్ష చవితినాడు జరుపుకోవాలి. ఈ రోజు విఘ్నేశ్వరుడిని పూజించడం వల్ల విఘ్నములు తొలుగుతాయని, చేపట్టిన కార్యంలో విజయం సాధిస్తారని భక్తులు విశ్వసిస్తారు. తెలుగురాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోనూ, ముఖ్యంగా జంటనగరాలైనా హైదరాబాద్, సికింద్రాబాదు ప్రాంతాలలో అత్యంత ప్రాముఖ్యతనిచ్చే పండుగగా 'గణేష్ చతుర్థి' మరింత ఉత్సాహంగా పిల్లాపాపలతో సహా ఉత్సవంలో పాల్గొంటారు.

హైదరాబాద్లోని ఖైరతాబాద్లో ప్రతిష్ఠించే వినాయకుని చూసేందుకు భక్తులు పలుప్రాంతాలనుండి తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది ఖైరతాబాద్లో శ్రీ దశమహా విద్యాగణపతి మహాగణపతిగా భక్తుల పూజలకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది విగ్రహం 63 అడుగుల ఎత్తులో ఉంటుందన్నారు. ఇది గత సంవత్సరం కంటే 13 అడుగులు ఎత్తైన (మట్టి విగ్రహం)తో కొలువుతీరనున్నారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు గవర్నర్ తమిళిసై తొలి పూజలు నిర్వహించనున్నారు. కాగా, ఈసారి ఖైరతాబాద్ గణనాథుడు ప్రపంచంలోనే అతిపెద్ద గణేష్ గా రికార్డు సృష్టించడం విశేషం. మహాగణపతి నవరాత్రులు సెప్టెంబరు, 18వ తేదితో ప్రారంభమౌతాయనీ గణేష్ నిమజ్జనం సెప్టెంబరు, 27, 28 తేదిన అనంత చతుర్దశి రోజున ఉంటుందని నిర్వాహకులు తెలియపరచడం గమనార్హం. పర్యావరణానికి హాని కలగకుండా ఉండేందుకు మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మహా గణేశుడిని ప్రతి ఏడాది లక్షలాది మంది దర్శించుకుంటారు.

## విఘ్నాధిపతి వైశిష్ట్యం

వినాయకుడిని విఘ్నాధిపతి అనీ, గణాధిపతి అనీ మనం స్తుతిస్తాం. అలాగే గణపతిని పూజించకుండా ఏ శుభకార్యం తలపెట్టం. మంగళకార్యాలలో విఘ్నాలు చోటు చేసుకోకుండా విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తాం. ప్రతి పూజా కార్యక్రమాలలో శుక్లాంభరధరం... అంటూ పూజ ప్రారంభిస్తారు. అలాగే ఓం గణానాం త్వా... అంటూ గణపతి మంత్రాన్ని పఠిస్తాం. అయితే ఈ మంత్రార్థాన్ని తెలుసుకుంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. వినాయకుడి వైశిష్ట్యంలో సాహితీవేత్తలకు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే కవులలో కూడా ఆయనే మేటి కవి. మేధావులలో సాటిలేని మేధావి. వేదాలకు నాయకుడు అన్న తర్వాత ఇక మేధాతనానికి కానీ, రచనా పటిమకుగానీ లోటు ఏం ఉంటుంది? అందుకేగా వ్యాస భగవానుడు మహాభారతాన్ని రాయటానికి వినాయకుడిని ఎంచుకుంది. అంతటి మహారచనను ఆపకుండా రాయగల శక్తి ఎవరికి ఉంది? అన్న ప్రశ్న తలెత్తినప్పుడు వినాయకుడు తప్ప ఎవరూ కనిపించలేదు. అందుకే ఘంటం ఆపకుండా రాయగల మహాశక్తిశాలి వినాయకుడిని మహాభారత రచనకు ఎంచుకున్నాడు వ్యాసుడు. అందుకే కవులకు, రచయితలకు, మేధావులకు ప్రాతః స్మరణీయుడు వినాయకుడు. ఓం గణానాం త్వా... అనే గణపతి మంత్రానికి అర్థం ఏమిటంటే, దేవగణాలకు అధిపతివి కనుక గణపతిగా పేరు గాంచిన ఓం గణాధిపా నిన్ను స్తుతించి ఆహ్వానం పలుకుతున్నాము. కవీం కవీనాం... కవులలో మేటి కవివి (కవి అంటే మేధావి అనే అర్థం కూడా ఉంది. అందుకే మేధావులలో సాటిలేని ఖ్యాతి గాంచినవాడవు అనే అర్థం కూడా వస్తుంది.) ఉపమ శ్రవః తమం అంటే సాటిలేని ఖ్యాతిగలవాడవు. జ్యేష్ఠ రాజం... శ్రేష్ఠులలో శ్రేష్ఠతముడవు. వేదాలకు నాయకుడవైన నీవు మా మా మొరలను ఆలకించి మమ్ము రక్షింప సత్వరం విచ్చేసి కటాక్షించు స్వామి. ఓ మహాగణపతి! నీకిదే మా నమస్సృతులు.

## వినాయక చవితి ముహూర్తం & పూజా విధానం..

ఈ ఏడాది సెప్టెంబర్ 18, 19వ తేదీలలో చతుర్థి వచ్చింది. దీంతో కొందరు ఈ నెల సెప్టెంబర్ 18 సోమవారం నాడు జరుపుకోవాలని, మరికొందరు 19వ తేదీ మంగళవారం జరుపుకోవాలని సందిగ్ధత నెలకొంది. వినాయక చవితి రోజు వేకువనే లేచి ఇంటిని శుభ్రం చేసుకొని మామిడి ఆకుల తోరణం కట్టుకోవాలి. వాకిళ్ళను అలంకరించుకోవాలి. కుటుంబ సభ్యులంతా తలంటుకొని స్నానం చేయాలి. ఈ సందర్భంగా వినాయక చవితి వేడుకలను ఎప్పుడు జరుపుకోవాలనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...

ఈ నేపథ్యంలో కాణిపాకం, తిరుమల పండితులతో పాటు ఇతర పూజలు వినాయక చవితి పండుగ తేదీపై స్పష్టత ఇచ్చారు. ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 12:39 గంటల వరకు తదియ తిథి ఉంటుందని.. ఆ తర్వాత చతుర్థి తిథి సెప్టెంబర్ 18న సోమవారం మధ్యాహ్నం ప్రారంభమై.. మరుసటి రోజు 19 సెప్టెంబర్ మంగళవారం రాత్రి 8:43 గంటలకు ముగియనుంది. ఉదయం తిథి ప్రకారం అయితే గణేష్ చతుర్థిని సెప్టెంబర్ 19వ తేదీనే జరుపుకోవాలి. అయితే 2000, 2009, 2010, 2019 సంవత్సరాల్లోనూ ఇలాంటి సందిగ్ధ పరిస్థితులే ఎదురవ్వడంతో తదియ తిథితో పాటు వచ్చే చతుర్థి రోజునే వినాయక చవితి జరుపుకోవాలని నిర్ణయించినట్లు పండితులు గుర్తు చేశారు. కావలసిన పూజా సామగ్రి పసుపు, కుంకుమ, గంధం, అగరువత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, అరటిపండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం లేదా పంచదార, పంచామృతాలు, తోరము, దీపారాధన కుందులు, నెయ్యి లేక నూనె, దీపారాధన వత్తులు వినాయకుడి ప్రతిమ, 21 రకాల ఆకులు, ఉండ్రాళ్ళు, పాయసం, భక్ష్యాలు. దేవుని గది వుంటే అందులో లేదా పరిశుభ్రమైన ప్రదేశంలో ఒక పీటవేసి, దానిపై మనం తెచ్చుకున్న వినాయకుడి విగ్రహాన్ని వుంచాలి. తెచ్చిన పూజా సామాగ్రిని కూడా అందుబాటులో వుంచుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు చాలా ఇష్టం. మిగిలిన భక్ష్యాలున్నా లేకున్నా వీటిని తప్పని సరిగా తయారు చేసుకోవాలి. వినాయకుడి విగ్రహం ఎదుట పీటపై కొంచెం బియ్యం పోసి దానిపై రాగి లేదా వెండి లేదా మట్టి పాత్రను వుంచాలి. దానికి పసుపు రాసి బొట్లు పెట్టాలి. దానిలో కొన్ని అక్షతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు వుంచి ఆపై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. ఆ తరువాత పసుపు ముద్దతో చిట్టి పసుపు గణపతిని తయారు చేసుకోవాలి. పూజకు ముందు ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరిణి వుంచుకొని పక్కన మరో చిన్న ప్లేటు పెట్టుకోవాలి. పూజ చేస్తున్నప్పుడు చేతికి పసుపు, కుంకుమలు అవుతాయి కాబట్టి చేతికింద ఒక శుభ్రమైన గుడ్డను వుంచుకుంటే బాగుంటుంది. వినాయకుని పూజలో పత్రికి ఎంతో ప్రాధాన్యత వుంది. పూజలో ఉపయోగించే



21 రకాల ఆకులు (ఏక వింశతి పత్రాలు) ఔషధ గుణాలు కలిగినవి. ఈ ఆకులతో గణపతిని పూజించడంవల్ల వాటినుంచి వచ్చే ఔషధ యుక్తమైన వాసనలు అనారోగ్యాల బారిన పడకుండా నివారిస్తాయి. పూజ చేసిన రోజు నుండి నిమజ్జనం చేసేవరకూ తొమ్మిది రోజులు ఆ పత్రి మన పూజామందిరాల్లో వుంటుంది. కనుక అన్ని రోజులూ ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుంది. ఇక వినాయకుని విగ్రహంతోపాటు పూజించిన పత్రిని కూడా నీళ్ళలో వేసినందువల్ల నదులు, చెరువుల్లోని నీళ్లు పరిశుభ్రపడుతుంది. కాలుష్యనివారణకు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేందుగ్గానూ 21 ఔషధగుణాలున్న పత్రాలను వినాయక పూజలో ఉపయోగించటం, వాటిని నదుల్లో నిమజ్జనం చేయడం ఆచారంగా వస్తున్న సాంప్రదాయం.

## చిన్నారులకు ప్రత్యేక పండుగ

వినాయకుని పూజా విధానం చిన్నారులను అమితంగా ఆకర్షిస్తుంది. వారికి పూజా విధానం, మన ఆచార సంప్రదాయాలు నేర్పేందుకు ఇది చక్కని అవకాశం. వివిధ రకాల ఆకులతో దేవుడ్ని పూజించడం ద్వారా వారికి ప్రకృతి ప్రాధాన్యతను వివరించే వీలుంది. చిన్నారులకు వీలుంటే రోజూ వేసుకునే దుస్తులకు భిన్నమైన బట్టలు వేస్తే వారికి వినాయకచవితి పట్ల మరింత ఆసక్తి పెరుగుతుంది. ఒకటి, మూడు ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాన్ని తయారు చేసి, పూజలో వుంచి దానిని పిల్లలు, పెద్దలు అందరూ ధరించవచ్చు. విద్యార్థులు పూజకు ముందుగా చదువుతున్న క్లాసు పుస్తకాలను చదువుల దేముడు వినాయకుని ముందు ఉంచడం ఆనవాయితీ.

## విఘ్నేశ్వరుని ఆధిపత్యం

వినాయకుడిని చవితి తిథినాడు భక్తి శ్రద్ధలతో కొలిస్తే వారి ఇంట కష్టాలనేవే రావని విశేషంగా నమ్ముతారు. ఎందుకంటే విఘ్నేశ్వరుడికి ఆ సర్వేశ్వరుడు విఘ్నాధిపత్యం ఇచ్చారు. విఘ్నాధిపత్యం ఎవరికి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్న శివపార్వతులు.. తమ కుమారులిద్దరైన గణేశుడు, కార్తికేయులను పిలిచి ఓ పరీక్ష నిర్వహిస్తారు. ముల్లోకాల్లో ఉన్న పుణ్య నదుల్లో స్నానమాచరించి ఎవరైతే ముందు కైలాసానికి వస్తారో వారే విజేత అనేది పరీక్ష. ఈ విషయాన్ని కుమారస్వామి తన వాహనం నెమలిని ఎక్కి తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. తన ఆకారాన్ని తలచుకుని బాధపడుతున్న గణేశుడు పరీక్షలోని అసలు సారాంశాన్ని పట్టి తల్లిదండ్రుల వద్దే ఉండి వారికి ముమ్మారు ప్రదక్షిణలు చేస్తాడు. కుమారస్వామి ఎక్కడికి వెళ్లినా అప్పటికే గణేశుడు చేరుకుని ఉండటాన్ని గమనిస్తాడు. ఆ విధంగా పరీక్షలో నెగ్గి విఘ్నాధిపత్యాన్ని పొందుతాడు గణేశుడు. ఈ విధంగా విఘ్నేశ్వరుని ఆధిపత్యం గురించి పురాణాల్లో అనేక కథలు ప్రాచుర్యంలో భాద్రపద శుద్ధ చవితి రోజున విఘ్నేశ్వరుడు పుట్టిన రోజని కొందరు, గణాధిపత్యం పొందిన రోజని ఇంకొందరు భావిస్తారు. మహేశ్వరాది దేవతా గణాలకు గణపతి ప్రభువు. అంటే సకలదేవతలకు ఆయనే ప్రభువన్న మాట. బ్రహ్మ తొలుత సృష్టి కార్యాన్ని ప్రారంభించే ముందు గణపతిని పూజించినట్టు రుగ్వేదం చెబుతోంది. బ్రహ్మవైవర్తన పురాణంలో 'గణ' శబ్దానికి విజ్ఞానమని, 'ణ' అంటే తేజస్సు అని పేర్కొన్నారు. ఇక పంచమ వేదంగా చెప్పుకునే మహాభారతాన్ని రచించిన వేదవ్యాసుడు తన లేఖకుడిగా గణపతిని నియమించాడు. గణనాథుడు జయకావ్యాన్ని అద్భుతంగా రాయడంతో దానిని తమ దగ్గరే ఉంచుకోవాలని దేవతలు తస్కరించారంటారు.

## విఘ్నేశ్వరునికి నైవేద్యం - తయారు చేసేవిధానం

బొజ్జగణపయ్యకు నైవేద్యంగా వారివారి సంప్రదాయాలను అనుసరించి నైవేద్యం సమర్పిస్తారు. అందులో ఉండ్రాళ్ళు నైవేద్యం తప్పనిసరిగా సమర్పించాలంటారు. ఉండ్రాళ్ళు బియ్యపు రవ్వతో తయారు చేస్తారు. ముందుగా శనగపప్పుని నాలుగు గంటల ముందు నానబెట్టుకోవాలి. తర్వాత ఒక దళసరి గిన్నె తీసుకుని అందులో ఒక కప్పు రవ్వకు రెండు కప్పుల నీరు పోసుకుని.. తగినంత ఉప్పు వేసుకుని నానబెట్టుకున్న శనగపప్పు వేసుకుని నీటిని మరగబెట్టుకోవాలి. తర్వాత బియ్యం రవ్వ వేసి.. కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని సన్నని మంటమీద ఉడికించి. దింపే ముందు కొంచెం నెయ్యి వేసుకోవాలి. తర్వాత మిశ్రమాన్ని గుండ్రంగా ఉండ్రాళ్ళుగా చుట్టుకోవాలి. వీటిని ఇడ్లి పాత్రలో పెట్టి ఒక 15నిముషాలు ఆవిరిమీద ఉడికించాలి. అంతే ఉండ్రాళ్ళు రెడీ. కొన్ని ప్రాంతాల్లో ఉండ్రారాళ్ళను బియ్యం పిండితో కూడా చేస్తారు. ఇదేగాక చలిమిడి, వడపప్పు, పానకం, బెల్లంతో కుడుములు, పాలతాళికలు, జిల్లేడుకాయలు, అలాగే పులిహోర, గుగ్గిళ్లు, స్వీట్లు, రకరకాల పిండి వంటలు చేసి దేవుడికి నైవేద్యంగా పెడతారు. తెలంగాణలో ప్రత్యేకంగా ఆరోజు పెసరపప్పుతో తుమ్మికూర, చింతకాయ వేసి పప్పు చేస్తారు. తుమ్మికూరంటే వినాయకుడికి బాగా ఇష్టమని నమ్ముతారు. వీటితోపాటు వాళ్లవాళ్ల ఆచారాలను బట్టి బొజ్జగణపతికి సమర్పిస్తారు.

## విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు-శోభాయాత్రలు

మట్టి వినాయకుడిన్ని పూజగదిలో ప్రతిష్టించిన తదుపరి ప్రత్యేక పూజలు చేయడంతో వినాయక చవితి రోజు నుంచి విఘ్నేశ్వరుడికి నవరాత్రి పూజలు మొదలవుతాయి. వీధివీధిలో ప్రతిష్ఠించిన మహాగణపతికి రోజుకొక్క తీరుగా భక్తిగీతాలు ఆలపిస్తూ, భజనలతో ఆ తొమ్మిది రోజులు భక్తిభావంతో మునిగితేలుతారు. ఈ పూజలు 3 రోజులు, 5 రోజులు, 9 రోజులు ఇలా ఎవరి తాహతు బట్టి వారు నిర్వహిస్తారు. అనంత చతుర్దశి నాడు గణేశుని సాగనంపుతూ ఉత్సవాన్ని జరుపుతారు. వచ్చే ఏడాది రావయ్య బొజ్జ గణపయ్య, గణపతి పప్పా మోరియా అంటూ భక్తులు నినదిస్తారు.

## విఘ్నేశ్వరుని ఉత్సవం - ఊరేగింపు

గతంలో హైదరాబాద్కే పరిమితమైన గణేశ ఉత్సవాలు ప్రస్తుతం రాష్ట్రమంతటా వ్యాపించాయి. యువత సంఘటితమై వీధివీధినా గణేశుని విగ్రహాలు ఏర్పాటు చేసి, నిత్యం పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తొమ్మిది రోజుల పాటు రంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నిలువెత్తు దేవుని విగ్రహం ఏర్పాటు చేసి సెభాష్ అనిపించుకుంటున్నారే కానీ, కొన్ని చోట్ల ఆ గణపతికి నిత్యపూజాదికాలు జరగటం లేదు. దేవుడి విగ్రహం అనేది ఏర్పాటు చేశాక నిత్యం విధిగా పూజ నిర్వహించాలి. కొండంత దేవుడికి కొండంత పత్రి సమర్పించలేకపోయినా ఫలమో, పత్రమో ఏదోఒకటి స్వామికి నివేదించాలి. గణేశుని ఉత్సవాలు, నిర్వహించే వారు ఈ కింది పద్ధతిని పాటిస్తే భక్తి, ముక్తి రెండూ లభిస్తాయి. జల, పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకుని విగ్రహాలనే ప్రతిష్ఠించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసిన బొమ్మలు, అతిగా రంగులు వాడిన బొమ్మలను వాడక పోవడం పర్యావరణ రీత్యా మంచిది. చవితి రోజు శాస్త్రోక్తంగా ప్రారంభించిన పూజను ఆరోజు నుంచి నిమజ్జనం జరిపే వరకు నిత్యం ఉదయం, సాయంత్రం యధాశక్తి పూజలు నిర్వహించాలి. రోజూ ఒక పూట అయినా ప్రసాదం తయారు చేసి దానిని అందరికీ పంచితే బాగుంటుంది. గణేశ ఉత్సవ స్థలాలు భక్తి కేంద్రాలుగా వుండాలి. రచ్చబండగా మారకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, గణేష్ ఉత్సవాన్ని, నిమజ్జన ఊరేగింపును ఆహ్లాదకరంగా సంయమనంతో జరుపుకోవడం ద్వారా అది అందరికీ శ్రేయస్కరంగా భాసిల్లుతుంది.

జై గణేషా గణపతి పప్పా మోరియా
సర్వేజనాః సుఖినోభవంతు!



-శారద శృంగేరి
9490 26 1119

# కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేముల వాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ లో శనివారం జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపల్ ద రక్షన్ వ సు ఫియా చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు.. అనంతరం కరెస్పాండెంట్ నరాల దేవేందర్ మాట్లాడుతూ భారతదేశం లో అధిక మంది మాట్లాడే హిందీ అని, భారత దేశానికి హిందీ భాష వల్ల ఎంత ప్రయోజనము ఉందో తెలిపారు..హిందీ భాషను జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆ భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలో భాషాభివృద్ధిపై సరియైన అవగాహన కల్పిస్తున్న హిందీ మేడంలు జి. మమత, శ్రీలత, ఏ. పద్మ జ్యోతి అభినందించారు.. అనంతరం ప్రిన్సిపాల్ ద రక్షన్ వసుఫియా మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశం పూర్తిగా అవగాహన కలుగుతుందని భారతదేశంలో ఎక్కడైనా పర్యటించ వచ్చని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా ఆస్పత్రిని సందర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 16: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిని మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు.

నూతనంగా ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, పోస్ట్ ఆపరేటివ్ వార్డులను మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటం మణారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో కొత్త అంబులెన్సులను ప్రారంభించారు. తెలంగాణలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అందుతుందని మంత్రి అన్నారు. అనంతరం అక్కడి నుండి నియోజక వర్గంలో నూతనంగా ఏర్పాటైన గోరుకొత్తపల్లి మండలంలో పర్యటించి తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని గొర్రెల కాపరి మృతి..



కరీంనగర్, సెప్టెంబర్ 16:శంకరపట్నం మండలం కొత్తగట్టు, గొల్ల పల్లె గ్రామాల మధ్య జాతీయ రహదారిపై శనివారం ఓ గుర్తు తెలియని వాహనం గొర్రెల కాపరిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం? కొత్తగట్టు గ్రామానికి చెందిన మల్యాల శ్రీనివాస్ గొల్లపలి గ్రామంలో ఉడికే తిరుపతి అనే గొర్రెల పెంపకం దారునికి గొర్రెల కాపరిగా పనిచేసున్నాడని పనిలో భాగంగా శ్రీనివాసు శనివారం ఉదయం కొత్తగట్టు ఇంట్లో నుండి భోజనం చేసి గొల్లపల్లెకు బయలుదేరగా కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామాల మధ్యగల బ్రిడ్జిపైన ఓ గుర్తు తెలియని వాహనణ ఢీకొట్టడంతో శ్రీనివాస్ సైకిల్ నుజ్జు నుజ్జయి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కేశవ పట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి శ్రీనివాస్ కు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యుల రోధనలు ఆకాశాన్నంటాయి. దీంతో రెండు గ్రామాల్లో విషాదఛాయలు అనుముకున్నాయి. ఎస్సై వెంట ఏఎస్ఐ మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లతీఫ్, రాంబాబు, రమేష్, హోంగార్డులు రవి, సదయ్య తదితరులు ఉన్నారు.

# శిక్షల పెంపుతోనే సమాజంలో మార్పు- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాయంలో వివిధ కేసుల్లో నిధుతులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన కోర్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు అభినందించి రివార్డులు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలిస్తూ, ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని ప్రతి కేసుల్లో పంచనమ చేసే సమయంలో ప్రత్యక్ష సాక్షులు ఫోటోలు వివరాలు సమగ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సాంకేతికత ప్రస్తుత రోజుల్లో కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించిన ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేయాలని శిక్షల శాతం పెరిగేలా పనిచేసే అధికారులను సిబ్బందికి రివార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , సి ఎం ఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, వేములవాడ టౌన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్, సిరిసిల్ల టౌన్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, ముస్తాబాద్ కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, డీసీర్బీ కానిస్టేబుల్ అవినాష్‌లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంశ పత్రం మరియు క్యాష్, రివార్డ్ అందజేశారు.

# అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రమేష్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ కోనాయిపల్లి లో విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ ప్రారంభించారు. అలాగే మట్టి వినాయకులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ బన్నాజీ,13 వార్డ్ కౌన్సిలర్ గడ్డమిద లావణ్య, శ్రీనివాస్, విద్య కమిటీ చైర్మన్ సప్ప ప్రధానోపాధ్యాయులు బూర సదానందం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అరుణ, ఎం లక్ష్మణ్ గ ఆర్ శ్రీనివాస్ బాబు . అరవింద ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమానీడ్లు రమాదేవి పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ప్రతిమల తయారీ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పర్యావరణ పరిరక్షణ కై తమ వంతు బాధ్యతగా పాఠశాలలో విద్యార్థులుమట్టితో మట్టి వినాయక ప్రతిమలను వివిధ రూపాల్లో తయారుచేసి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీశారు.. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజించాలన్నారు. విద్యార్థులకుపండుగ సమయంలో పర్యావరణ అనుకూలంగా మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని, కాల్యుషం నుండి జలాలను కాపాడాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల ప్రాధాన్యతను తెలియజేశారు. తల్లిదండ్రులకు, పట్టణ ప్రజలకు ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు పట్టణ ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట్రాజం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.